# కాళరాత్రి

—కాళహస్తి వెంకట శేషగిరిరావు.



డన్‌లప్ కుషన్ బెడ్‌పైన పడుకొని మయూరి సచిత్రవార పత్రిక చదువుతోంది ప్రియాంక.

బోర్లాపడుకొని దిండుపైన చేతులాన్చి ఈ వారం శృంగార కథలో లీనమైపోతూ...

ప్రియాంక లక్షాధికారి మాధవ్‌గారి ఏకైక సంతానం. అందుకే గారాబం, చిలిపిదనం ఆవిడ స్వంతం. లక్షలు పోసి కొనుక్కుంది కాంట్రాక్ట్‌లలో ఆరితేరిన నరేంద్రని.

మొదటి రాత్రి నరేంద్రకు ప్రియాంక సౌందర్యంలో అనేక మంది కనిపించారు. శ్రావణి, సరిత, లత, సింధూర, శైలజ, కోమల... ''అందమే ఆనందం'' అనే తత్వం నరేంద్రదీ. ఆ అందాన్ని ఆనందించి జీవిత మకరందాన్ని జుర్రుకోవాలనే వాళ్ళకు చివరకు గురువైపోయాడు.

నరేంద్ర ముద్దులో ప్రియాంకకి విజయ్ కిరణ్ తపన పలకరించలేదు. బెడ్‌లైట్ వెలుగులో ఒక ముఖకవళికలు మరొకరికి అవగతం కావడం లేదు.

తమకాన్ని తృప్తి పరచుకోడానికి యిద్దరికి మొదటిరాత్రి చాలకపోయినా... ఒకరి మనస్తత్వాన్ని మరొకరు తేలికగా పసిగట్టగలిగేరు మిగిలిన రెండు రాత్రులలో. అందుకే ఎంతో సంతృప్తి ప్రకటించేవారు. సుఖ దాంపత్య జీవనానికి వారిరువురే ప్రతీకలైనట్లు, వారిద్దరు ఒకరికొకరు ''మేడ్ ఫర్ ఈచ్ అదర్'' అన్నట్లు ! ప్రియాంక కంటే బాగా డబ్బున్న వాడవటం చేత నరేంద్ర భౌతికంగా ఏలోటూ చేయలేదు. ఖరీదైన బంగళా... పై అంతస్తులో తన అభిరుచుల కనుగుణంగా తీర్చిదిద్దుకున్న బెడ్‌రూమ్, ప్రియాంక కదిల్తే నౌకర్లు... మెదిల్తే పనివాళ్ళు... పాపం ప్రియాంక... బంగారు పంజరంలో చిలకైపోయింది.

నరేంద్ర ఊరిలో లేనప్పుడు తరచుగా జ్ఞాపకం వచ్చేవాడు విజయ్ కిరణ్ .

నెలకు పట్టుమని పదిరోజులైనా యింటి పట్టున ఉండని నరేంద్ర మిగిలిన రాత్రులన్నీ ఆనందంగానే గడుపుతున్నట్లు ప్రియాంకకి మరి తెలియదు. ''ప్రియాంకకే శిక్ష విధించాల్సిందే'' అని అనుకునే నరేంద్ర పని లేకపోయినా పరాయి ఊరుపోయి వస్తూ వుంటాడు... లేదా క్లబ్బుల్లో కాలక్షేపం చేస్తూ ఉంటాడు.

నరేంద్ర అందుబాటులోలేని సమయం కంటిని నిద్రకనికరించని రాత్రి... ఒంటరిగా హంసతూలికా తల్పంపై ప్రియాంక... మెదడును మరిగించే కోరికల మధ్య...

ఒంటరిగా చిక్కిన ప్రియాంక... ఎదురుగా విజయ్ కిరణ్

అతని చేతులు ఆమె శరీరం పైన ఎక్కడెక్కడో... మెత్తమెత్తగా... గట్టిగట్టిగా కదిలిపోతున్నాయి.

ఆమె ముఖారవిందంపై స్వేద బిందువులు ముత్యాల్లా మెరుస్తున్నాయి

తనివి తీరడం లేదామెకు. ఏదో చేస్తున్నాడు కాదనలేదు. ఇంకా ఏదోకావాలన్న తపన... చేయాలన్న ఆరాటం... తన దాహాన్ని తీర్చుకోవాలన్న తపనతో, ఆరాటంతో అతనికి పూర్తిగా సహకరిస్తోందామె.

అతను... ఆమెను అందిన చోటల్లా ముద్దుల్లో తడిపేస్తూ... మునిపంటి కొరికేస్తూ... చేతులతో బలంగా నలిపేస్తున్నాడు.

ఆమెకు ఆ చేష్టలు చాలా... హాయితోనే బాధ! తమకంతో వేడి నిట్టూర్పులు విడుస్తూ మధురంగా మూలుగుతోందామె.

తనకేదో అయిపోతోంది...

తట్టుకోలేక పోతోంది...

ప్రియాంకకి ఒంటినిండా చెమటలు... శరీరం వేడి జారిపోయింది. మెల్లగా లేచి టేబిల లైట్ స్విచ్ ఆన్‌చేసింది. మధురానుభూతిని నెమరువేసుకోడాన్కి... హీరోయిన్ పాత్రలోతాను లీనమై పోవడాన్కి!

మయూరి సచిత్రవారపత్రికలో సంచలనం సృష్టించిన 'కాళరాత్రి' శృంగారకథను తనివితీరా చదువుతోంది.

